AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.36/2021/SP/TS** **Date: 06-07-2021**

ఆత్మీయ జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి అపార కరుణా కటాక్షాలతో కరోనా విజృంభించిన సమయంలో సంస్థ పెద్దలు చెప్పిన ఆదేశాలను పాటిస్తూ వైద్య సేవలను కొద్దిరోజుల పాటు నిలిపివేసినాము. ఇప్పుడు మన తెలంగాణ రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు కొద్ది కొద్దిగా నెలకొంటున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని అనేక జిల్లా అధ్యక్షులు వైద్య సేవలను పునః ప్రారంభించాలి అని కోరుచున్నారు. ఈ విషయాన్ని అఖిల భారత అధ్యక్షులతో సంప్రదించి ఈ క్రింది ఆదేశాలను జారీచేయడమైనది.

1. వైద్య సేవలు పునః ప్రారంభము ఆయా జిల్లా అధ్యక్షుల పర్యవేక్షణలో, వారి పూర్తి బాధ్యతతో మాత్రమే జరగాలి. వారు లోకల్ గా అవసరమైన అనుమతులు తీసుకొంటారు.
2. కరోనా నిబంధనలు (మాస్క్ ధరించుట, చేతులు శానిటైజ్ చేసుకొనుట, దూరమును పాటించుట) తప్పని సరిగా పాటించాలి.
3. శ్రీ సత్యసాయి క్లినిక్ లోనికి కానీ, వైద్య శిబిరములలోనికి కానీ ప్రతీ పేషెంట్ ని శానిటైజ్ చేసి, మాస్క్ ధరించిన తరువాత మాత్రమే లోనికి అనుమతించవలెను. పేషెంట్స్ దగ్గర మాస్క్ లేనియెడల మనం వారికి సరఫరా చెయ్యాలి. అటువంటి వారిని మాత్రమే లోనికి అనుమతించాలి.
4. పేషెంట్స్ ఒకరిని ఒకరు తాకకుండా దూరము దూరముగా కూర్చునేలా ఏర్పాట్లు చెయ్యాలి.
5. డాక్టర్లకు తప్పకుండ మాస్కులు, శానిటైజర్లు, glouses సరఫరా చెయ్యాలి.

6. డాక్టర్స్ ఉన్న గదిలోనికి ఒక పేషెంట్ తరువాత మరొక పేషెంట్ మాత్రమే వెళ్ళాలి.
7. మందులు ఇచ్చే స్థలములో గుంపులుగా ఉండరాదు. దూరాన్ని తప్పని సరిగా పాటించాలి.
8. కొన్ని ప్రదేశములలో పేషెంట్స్ కు స్వామివారి అన్న ప్రసాదాన్ని ఇస్తున్నారు. వాటిని పాకెట్స్ రూపంలో మాత్రమే ఇవ్వాలి.
9. పై సూచనలు తప్పనిసరిగా పాటించేలా చూడండి.
10. వైద్య శిబిరములు, మొబైల్ క్యాంప్స్, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్, శ్రీ సత్యసాయి క్లీనిక్ నిర్వహణలో ఇంకా సందేహములు ఉంటే శ్రీ అశోక్ రెడ్డి గారు, రాష్ట్ర సేవా కో-ఆర్డినేటర్ గారిని కానీ, శ్రీ జి. భాస్కరరావు గారు, రాష్ట్ర మెడికల్ ఆక్టివిటీ ఇంచార్జిని కానీ సంప్రదించవలెను.

పై సూచనలను పాటిస్తూ వెంటనే వైద్యసేవలు ప్రారంభించుకోవచ్చును.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్